# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 330, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -03 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## భారీ నౌకలో వైరస్ కలకలం.. 200 మందికి సోకిన నోరో వైరస్



సౌతాంప్టన్ నుంచి తూర్పు కరేబియన్ కు బయలుదేరిన 'క్వీన్ మేరీ 2' నౌక

న్యూయార్క్ చేరుకున్నాక వైరస్ సోకిన విషయం గుర్తింపు

బాధితులకు చికిత్స అందించి నౌకను శానిటైజ్ చేసిన అధికారులు

## నేపాల్ లో హింస..

## మాజీ రాజు జ్ఞానేంద్రను అరెస్టు చేయాలని ప్రభుత్వ నిర్ణయం!



ప్రజాస్వామ్య ప్రభుత్వంపై నేపాలీ ప్రజల విముఖత

మళ్లీ రాచరిక పాలనే కావాలంటూ కొంతకాలంగా ఆందోళనలు

నిరసన ప్రదర్శనల్లో హింస.. వారం రోజుల కిందట ఇద్దరి మృతి

## ఉగ్రవాద గ్రూపులకు మద్దతు..

## అమెరికాలో విదేశీ విద్యార్థులపై ఏఐ నిఘా



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత.. అక్కడి విదేశీ విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఎట్నుంచి ఏ ముప్పు వచ్చి మీదపడు తుందోనని వారంతా బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ క్రమంలో దేశ వ్యతిరేక కార్యకలాపాలకు మిగతా..2లో

## నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను: జగన్



తాడేపల్లిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జగన్ సమావేశం

విలువలు, విశ్వసనీయతను నమ్మే వ్యక్తిని నేను అంటూ జగన్ ప్రసంగం

పార్టీ కూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నానని వెల్లడి

అమరావతి : వైసీపీ అధినేత జగన్ ఇవాళ తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు.

## సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమైన టీటీడీ సమావేశం



చంద్రబాబుతో సమావేశమైన టీటీడీ పెద్దలు బీఆర్ నాయుడు, శ్యామలరావు, వెంకన్న చౌదరి

టీటీడీకి పలు సూచనలు చేయనున్న చంద్రబాబు

వివిధ అంశాలను చంద్రబాబు దృష్టికి తీసుకెళతామన్న బీఆర్ నాయుడు

అమరావతి : సచివాలయంలో సీఎం చంద్రబాబు గారి అధ్యక్షతన టీటీడీ సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు,ఈఓ శ్యామలరావు, జేఈవో వెంకన్న చౌదరి తదితర అధికారులు హాజరయ్యారు. వేసవి దృష్ట్యా తిరుమలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చంద్రబాబు పలు సూచనలు చేయనున్నారు. తిరుమలలో పెండింగ్ అంశాలపై చర్చించనున్నారు. సీఎం చంద్రబాబు టీటీడీ పూర్తిస్థాయి ప్రక్షాళన, అభివృద్ధి తో పాటు.... తిరుమల పవిత్రత పెంపుదలపై సమీక్ష నిర్వహించనున్నారు.

# తప్పుడు ప్రచారాలు చేస్తే సహించను...

# రెడ్ బుక్ లోకి ఎక్కిస్తా: మంత్రి లోకేశ్

### రిలయన్స్ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటుకు మంత్రి లోకేశ్ భూమిపూజ

సీబీఎన్ పీ4 విధానానికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్లతో నాంది అన్న మంత్రి

అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ సింగిల్ టార్గెట్‌గా వెల్లడి

కనిగిరి ప్రాంతంలోనే 50 సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్న లోకేశ్

త్వరలోనే కనిగిరి ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన చేస్తామని వ్యాఖ్య

రిలయన్స్ సీబీజీ ప్లాంట్లతో 2.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలన్న మంత్రి

2లో



వివరాలు 2లో..

అమరావతి : సీఎం చంద్రబాబునాయుడు చెప్పిన పీ4 విధానానికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్స్ నాంది కాబోతున్నాయని, పేదరికం లేకుండా చేయడంలో ఇదొక ముఖ్యమైన అడుగు కాబోతోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలం దివాకరపురంలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటుకు మంత్రి లోకేశ్ బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ప్రసంగించారు.

నైపర్ గడ్డితో గ్యాస్

ఎటువంటి నీటివసతి లేని మెట్టప్రాంతంలోని రైతులకు ఈ ప్లాంట్స్ ద్వారా పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. నైపర్ గడ్డితో గ్యాస్ తయారు చెయ్యబోతున్నారు. మిగతా..2లో

## కంచె గచ్చి భూములపై నిజనిర్ధారణ నివేదిక పంపండి.. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఆదేశం



- ఇప్పటికే ఉన్న కోర్టు తీర్పులను పరిగణంలోకి తీసుకోని ముందుకు వెళ్లాలని సూచించింది
- వాస్తవధార నివేదికతో పాటు సంబంధిత శాఖ తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని స్పష్టం

హైదరాబాద్ : కంచ గచ్చిబౌలి భూములపై వెంటనే నిజ నిర్ధారణ నివేదిక పంపాలని రాష్ట్ర అటవీశాఖ అధికారులను కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ ఆదేశించింది. మిగతా..2లో

## లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లు... విపక్షాలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు

వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన మంత్రి కిరణ్ రిజిజు

బిల్లులో లేని అంశాలను లేవనెత్తి ప్రజలను విపక్షాలు తప్పుదోవ పట్టించాయన్న మంత్రి

మైనారిటీల్లో అనవసర భయాలను సృష్టిస్తున్నారని మండిపాటు



న్యూఢిల్లీ : వివాదస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు ఎట్టకేలకు లోక్‌సభ ముందుకు వచ్చింది. విపక్షాల నిరసనల నడుమ బుధవారం మధ్యాహ్నం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు బిల్లును మిగతా..2లో

## అదే జరిగితే అక్కడికి రేవంత్ బుల్డోజర్లను పంపించాలి..



- 'మై హోమ్ విహంగ' భూములపై కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ : : హెచ్‌సీయూ భూముల వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో 'మై హోమ్ విహంగ' నిర్మాణానికి భూములు కేటా యించామనడంలో మిగతా..2లో

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు



# రిజర్వేషన్లు కావాలంటే జనాభా తేలాలి: రేవంత్ రెడ్డి

- జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల ధర్నా
- బీసీల గొంతును వినిపించడానికే కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- ఢిల్లీ గద్దెపై ఎప్పుడూ మీరే ఉండరు, వారి ధర్మబద్ధ కోరిక నెరవేర్చండి: సీఎం రేవంత్
- దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలనేది కాంగ్రెస్ నిర్ణయమన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్ : స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు అమలు చేయాలంటే జనాభా లెక్కలు తేలాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీ సీ సంఘాల ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సందర్భంగా మాట్లాడుతూ, బీసీల గొంతు వినిపించడానికే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనాభా ఎంత ఉందో మిగతా..2లో

బలహీనవర్గాల లెక్క తేల్చాలని మొరార్జీ దేశాయ్ మండలి కమిషన్ ఏర్పాటు చేశారని, 52 శాతం బలహీనవర్గాలకు 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని మండలి కమిషన్ చెప్పిందని తెలిపారు. బీసీల రిజర్వేషన్లకు కేంద్రంలోని బీజేపీ సిద్ధంగా లేదు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసింది. 2025 వచ్చినా జనాభా లెక్కలు తేల్చడం లేదు. బీజేపీ కుట్ర చేసి జనగణన వాయిదా వేస్తూ వచ్చింది..అని సీఎం రేవంత్ ఆరోపించారు.

## హెచ్ సీయూ భూముల జోలికి వస్తే ఖబర్దార్..

# ఎంపీ ఈటల హెచ్చరిక



భూములు అమ్మకపోతే ఒక్కరోజూ కూడా ప్రభుత్వాన్ని నడవలేని పరిస్థితి ఉంది

యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాలను ఈ ప్రభుత్వం రూ.40 వేల కోట్లకు అమ్మకానికి పెట్టిందని ఫైర్

యూనివర్సిటీని వదిలి వెనక్కి వెళ్లిపోవాలని, విద్యార్థులపై నమోదు చేసిన కేసులు కొట్టివేయాలని ఆయన డిమాండ్

హైదరాబాద్ : రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. భూములు అమ్మకపోతే ఒక్కరోజూ కూడా ప్రభుత్వాన్ని నడవలేని పరిస్థితి ఉందని ధ్వజమెత్తారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మి ప్రభుత్వాన్ని నడపాలనే సిగ్గుమాలిన పనికి రేవంత్ రెడ్డి సర్కార్ ఒడిగడుతోందని దుయ్యబట్టారు. హెచ్ సీయూ భూముల వేలం నిలిపివేయాలని ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద టీ బీజేపీ నేతలు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మిగతా..2లో

## నేడు ఉచిత గుండె వైద్య శిబిరం

రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : నియోజకవర్గంలోని నిజాంపట్నం మండలం ఆమదాల పల్లి గ్రామం సచివాలయం వద్ద గురువారంఉదయం 9 గంటల నుండి రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ , వారి సోదరులు శివప్రసాద్ ఆశీస్సులతో నిజాంపట్నం మండలం జడ్పిటిసి సభ్యులు నర్రాసుబ్బయ్య ఆద్వర్యంలో హెల్ప్ హాస్పిటల్స్ విజయవాడలి వారిచే ఉచిత గుండె వైద్య పరీక్షలు నిర్వహించబడును. అని నర్రా సుబ్బయ్య తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆయాసం, గుండె దడ, గుండె నొప్పి, గుండె బరువుగా ఉండడం, తల తిరగడం, ఎడమ చేయి లాగటం మరియు ఎక్కువ కాలంగా బి.పి, షుగర్ ఉన్న వారికి ఎంతో ఖరీదైన గుండె స్కానింగ్ పరీక్షలు ఈసీజీ , మరియు2డి ఎకో స్కానింగ్ పరీక్షలు ఉచితముగా చేయబడును. అని అనర్అవసరమైన వారికి ఉచితముగా యాంజియో గ్రామ్పరీక్ష చేసి ఉచిత వైద్యంఅందించబడును అని తెలియజేశారు కావున ఆముదాలపల్లి మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకో గలరు.అని తెలియజేశారు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి చేవెళ్ల ( జనం రిపోర్టర్ ) : -టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,సీనియర్ నాయకులు ప్రకాష్ గౌడ్సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలని టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,సీనియర్ నాయకులు ప్రకాష్ గౌడ్ తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 315వ వర్ధంతిని పురస్కరించుకొని చేవెళ్లలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బహుజన ఆత్మగౌరవానిక ి,ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, చేవెళ్ల మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాలయ్య, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్, యువ నాయకులు సాయికిరణ్ గౌడ్, సాయి వంశి గౌడ్, అంజన్ గౌడ్, నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా ముగిసిన రాజవొమ్మంగి శ్రీ శ్రీ నూకాలమ్మ తల్లి జాతర తిరునాళ్ళు



రాజవొమ్మంగి,2 ఏప్రిల్ జనం రిపోర్టర్:అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో కొత్త అమావాస్య ,ఉగాది పర్వదినాలను పురస్కరించుకుని స్థానిక సంత మార్కెట్ ఏరియాలో కొలువై ఉన్న శ్రీనూకాలమ్మ తల్లి జాతర తిరునాళ్ళు ఐదు రోజుల పాటు ఘనంగా జరిగాయి మంగళవారంతో ముగిశాయి ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆలయ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్,స్థానిక సర్పంచ్ రమణి,ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు,జెట్టి అప్పారావు లను ఆలయ కమిటీ సభ్యులు దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పెద్దిరాజు మాట్లాడుతూ శ్రీ నూకాలమ్మ తల్లి జాతర ఉత్సవాలు నిర్వహించేందుకు ఐదు రోజుల పాటు సహాయ సహకారాలు అందజేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అద్దేపల్లి చిన్నారావు,పెదిరెడ్ల సత్యనారాయణ,జెట్టి మధు శేఖర్,చెక్కా లోవరాజు, మరిచర్ల శ్రీనివాస్,దంతులూరి ప్రశాంత్ వర్మ,గోపి,శివ,స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఏప్రిల్ 8వతేదీన అనంతపురము హాలు నందుజరిగే హార్టికల్చరల్ రాష్టసధస్సును జయప్రధముచేయండి

దఫేదార్ చిన్నప్పయాదవ్



సింగనమల ( జనం రిపోర్టర్ ) : జిల్లారైతుసంఘము అధ్యక్షులుఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సింగనమల సిపిఐ కార్యాలయంలో హార్టికల్చర్ రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులుదఫేధార్ చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,వెనుకబడిన ప్రాంతాలలో పండ్ల తోటల పెంపకాన్ని అభివృద్ధి చేస్తామనిప్రభుత్వము చెప్పడం జరిగింది అందులో భాగంగాఅనంతపురము జిల్లాను హార్టికల్చర్ హబ్ కు విస్తృతంగా నిధులు విడుదల చేయాలనిఅనంతపురం జిల్లా మెట్ట ప్రాంతం అందుకోసం నీటు తడులు తట్టుకునే పండ్ల మొక్కలనుఅభివృద్ధిచేయాలి, ఉద్యాన పంటలను జిల్లాలో రైతులు కష్టపడి పండ్లు కూరగాయలు పండిస్తే గిట్టుబాటు ధర లేక మరోపక్క కోల్డ్ స్టోరేజ్ లులేక పంటలు గిట్టుబాటు లేకున్నా నష్టానికి అమ్ముకోవడం జరుగుతున్నది మరోపక్క దళారుల వ్యవస్థ అధికమవుతున్నది అందు కోసం పండ్లు కాయగూరలు పండించే రైతుల సమస్యలపైడ్రైల్యాండ్ హార్టికల్చరల్ సమస్యలపై సదస్సు జరుగుతున్నది కావున రాష్ట్ర వ్యాప్తంగా రైతులు కౌలు రైతులు హాజరవుతున్నారు అందుకోసంఈ నెల8వతారీఖునజిల్లాకేంద్రములోని %గ్రా%హాలునందు జరిగే రాష్టస్థాయి హార్టికల్చరల్ సధస్సుజరుగుతుందికావున జిల్లా వ్యాప్తంగా రైతులు కౌలురైతులు వచ్చి సదస్సులో సలహాలు సూచించి సధస్సును జయప్రదం చేయవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ద్వారా కోరడమైనది.ఈ కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, రైతు సంఘం నాయకులు నారప్ప, చిదంబరప్ప, షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలోని గ్రీవెన్స్ కు 29 అర్జీలు నమోదు



రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను త్వరితగతన పరిష్కరించేందుకు రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి జి శ్రీనివాసరావు తెలియజేశారు బుధవారం స్థానిక టిడిపి కార్యాలయానికి 29 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు పెన్షన్ల కోసం ఆరుగురు అర్జీలు నమోదు చేయగా భూ సమస్యలు, రహదారుల నిర్మాణం, సిసి రహదారులు నిర్మించాలని ఆయన తెలియజేశారు ఈ అర్జీలను అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందనిఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో సత్య ప్రసాద్ సోదరులు శివప్రసాద్ కృష్ణ పశ్చిమ డెల్టాల అధ్యక్షులు పంతాని మురళీధర్ రావు బి సూర్యారావు పాల్గొన్నారు

## విప్లవ వీరుడా... అందుకో నివాళి
## తరతరాలకు తరగని స్ఫూర్తి ప్రదాత శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి శంకర్ పల్లి ( జనం రిపోర్టర్ ) : శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ ఆత్మ బలిదాన్ దివస్ (వర్ధంతి) వేడుకలు ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన తొలి తెలుగు తేజం. గోల్కొండ కోటపై మొగలాయిల పెత్తనాన్ని ధిక్కరించిన ధీశాలి. ఔరంగజేబుకే ముచ్చెమటలు పట్టించిన పోరాట యోధుడు. పేదల పాలిట ఆపద్బాంధవుడు... సమసమాజ స్థాపన సాధనకు ప్రాణాలను పణంగా పెట్టిన వీరుడు. రాజరికంలో వికసించిన సామ్యవాద గొంతుక సర్దార్ సర్వాయి పాపన్న. నేడు ఆయన 315వ . ఆత్మ బలిదాన్ దివస్ (వర్ధంతి) ఈ సందర్భంగా ఆ మహావీరుడి యాదిలో..! గోల్కొండ ఖిల్లాపై విజయ పతాకాన్ని ఎగురేయడమే లక్ష్యంగా తుదివరకు పోరాడిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్. జన హృదయంలో అతనొక సర్దార్. చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల పీరు, కొత్వాల్ మీరు సాహెబ్...వీరంతా ఆయన ప్రధాన అనుచరులు. పన్నెండు మందితో మొదలైన ఆ పోరాటం, పన్నెండు వేల మంది సైన్యంగా అవతరించింది. అదంతా పాపన్న నాయకత్వంలో రూపొందిన సైన్యమే. “అమ్మా! తాటిచెట్టు ఎక్కను. లొట్టి పట్టను. గోల్కొండ పాలనా పగ్గాలు పట్టడమే నా జీవిత ఆశయం” అని తన తల్లి సర్వమ్మకు పాపన్న మాటిచ్చినట్లు చారిత్రక అధ్యయనకారుల రచనల ద్వారా వెల్లడవుతుంది. “గోల్కొండ కోటను ఏడు గడియలు పాలించాడు. కుతుబ్‌షాహీ రాజ్యాన్ని ఓడించిన ఔరంగజేబు 1687లో గోల్కొండ రాజ్యాన్ని హస్తగతం చేసుకున్నాడు. అదే సమయంలో ప్రాంతాల వారీగా జాగిర్దారు, సుబేదారుల పదవుల్లో తన మనుషులను నియమించి, వాళ్లకు పరిపాలనా బాధ్యతలు అప్పగించాడు మొగల్ చక్రవర్తి. జాగిర్దార్లు, పాలనాధికారుల దౌర్జన్యాలకు అడ్డూ అదుపూ లేకుండా సాగాయి. పేద, సామాన్య ప్రజల నుంచి విపరీతంగా పన్ను వసూలు చేయడం పెచ్చుమీరింది. అధికారంలో ఉన్నవాళ్ల ఆగడాలు పెరిగాయి. పేదల కష్టాలు, కడగండ్లను చూసి చలించిన సర్వాయి పాపన్న పెత్తందారీలపై ధిక్కార బావుటా ఎగురవేశాడు. సైన్యాన్ని కూడగట్టి గెరిల్లా పోరాటం ద్వారా తన స్వస్థలం ఖిలాషాపూర్ రాజధానిగా పాలన సాగించాడు. భువనగిరి కోటను వశం చేసుకొని సుమారు రెండు దశాబ్దాల పాటు ఏలాడు. లొట్టిపట్టే చేతితో ఆయుధం ధరించి రాచరికంలో సామ్యవాద సమాజాన్ని నెలకొల్పేందుకు ప్రయత్నించాడు. పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలీకుడు కూడా. రాజవంశీకులే రాజ్యాధికారం చేపడతారనే నానుడిని చెరిపేసి, చరిత్రలో మహావీరుడిగా చిరస్మరణీయుడిగా మిగిలాడు. మొగలాయిలకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న 1710 లో కన్నుమూశారు. ఆయన మరణంపై పలు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. శత్రువుల చేతిలో కన్నుమూయడాన్ని అవమానంగా భావించిన పాపన్న తన బాకుతో తానే శిరచ్ఛేదనం చేసుకున్నాడని ప్రచారంలో ఉంది. దక్కన్ రాజ్యంపై ఢిల్లీ పెత్తనాన్ని ధిక్కరించి గోల్కొండ ఖిల్లాపై స్వతంత్ర్య బావుటా ఎగరేసిన సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకం. సమకాలీన రాజకీయాలకూ ఆయన ధిక్కార బాట ఆదర్శనీయం.

## అత్త సొమ్ము అల్లుడి దానం నిధులు కేంద్రానివి సోకులు రాష్ట్రానివి

### రేషన్ బియ్యం పై రేవంత్ సర్కార్ తప్పుడు ప్రచారం



నర్వ/వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్ 2 ( జనం రిపోర్టర్ ) : సన్న బియ్యం పంపిణీలో 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం,1 కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వాటా ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నలుగురు మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అత్త సొమ్ము, అల్లుడు దానం చేసే విధంగా నిధులు కేంద్రాన్ని సోకులు రాష్ట్రాన్ని అన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రవర్తిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తుంది. వాడవాడల కాంగ్రెస్ నేతలు,ప్రజా ప్రతినిధులు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అద్భుత పథకంగా జోరుగా ప్రచారం చేసుకుంటున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ మాత్రం కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తుంది. సొమ్మొకడిది..సోకొకడిది”అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహారం నడుస్తుందని, పేద ప్రజలకు ఇచ్చే 6 కిలోల బియ్యంలో 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1 కిలో మాత్రమే ఇస్తుందని, కరోనా సమయం నుండి కేంద్ర ప్రభుత్వమే ఐదు కిలోల బియ్యాన్ని ఉచితంగా అందిస్తుంది కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు మాత్రం అందుకు భిన్నంగా తామే పూర్తిగా భరిస్తున్నట్లు,మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని,తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రేషన్ బియ్యం పథకం కోసం కేంద్ర ప్రభుత్వం పదివేల కోట్లు ఖర్చు చేయడం అక్షర సత్యమని,కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పే మాటలు..చేసే పనులకు పొంతన లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే పదివేల కోట్లు భరిస్తుందని బహిరంగ సభలలో చెప్పడం సిగ్గుచేటని బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మండిపడ్డారు. అదేవిధంగా ప్రజా సంక్షేమం.అప్పులే పుట్టట్లేదు,ఖజానా ఖాళీ అయింది, అని చేతులెత్తేసిన మీకు సన్న బియ్యానికి డబ్బులెక్కడ నుంచి వచ్చినవి అని ఈ సందర్భముగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రజాపాలన.. అని డబ్బా కొట్టుకుంటున్న కాంగ్రెస్ నేతలు తాము ఇచ్చిన ఎన్నికల హామీలు కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం, మహిళా భరోసా కింద ప్రతి మహిళకు 2500 నగదు,4,000/- వృధాప్య పింఛన్ ఇవ్వలేదు, కౌలు రైతులకు 12,000/- ఇవ్వలేదు, మహిళలకు స్కూటీలు ఇవ్వలేదు,పూర్తిగాని రైతు భరోసా, ఇలా అన్ని పథకాలు పక్కకు పెట్టి, “అత్త సొమ్ము అల్లుడు దానం “అన్న చందంగా కాంగ్రెస్ సర్కార్ ప్రచారం చేసుకుంటుందని,త్వరలోనే భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ కుట్రలను తిప్పి కొడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధిని,ప్రజలకు జరుగుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తామని,రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా ఏంటో తెలుస్తుందని బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు.

## బీ.సీ. కార్పొరేషన్ ద్వారా దివ్యాంగులకు రుణాలు మంజూరు చేయండిషేక్. కాలేషా



పొదిలి ( జనం రిపోర్టర్ ) : ఈరోజు వేటపాలెం మండలం వేటపాలెం మండల ప్రజా పరిషత్ అధికారి వారి కార్యాలయంలో సూపర్ డెంట్ %వీ.ఎ.నా%. శర్మ గారిని కలిసివేటపాలెం మండలంలోని అర్హులైన దివ్యాంగులకు బీ.సీ. కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలలో ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం 5% రిజర్వేషన్ అమలుపరచాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా..వివరాలలోకి వెళితే..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అర్హులైన దివ్యాంగులకు బి.సి. కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు జీ.వో. ఎం.ఎస్. నెంబర్. 43 ప్రకారం 5% రిజర్వేషన్ అమలుపరచాలని కోరుకుంటున్నాము. అలాగే దరఖాస్తు చేసుకున్న అర్హులైన దివ్యాంగులకు వేటపాలెం మండలంలోని కొన్ని బ్యాంకులలో రుణాలు పొందాలంటే చాలా కష్టంగా మారింది దివ్యాంగులు మీరు ఏ విధంగా రుణాలు చెల్లిస్తారని దివ్యాంగుల ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. ఇది మంచిది కాదు జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం విచారించి తమరే చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. అలాగే వేటపాలెం మండలంలోని అర్హులైన దివ్యాంగులు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి వారికి రుణాలు ఇచ్చే క్రమంలో బ్యాంకుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను కూడా తమ విచారించి పరిష్కరించాలని కోరుకుంటున్నాము. ఇప్పటికే బాపట్ల జిల్లా కలెక్టర్ గారి సూచనల మేరకు జిల్లా బీ.సీ. కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారు దివ్యాంగులకు 5% రిజర్వేషన్ అమలుపరచాలని తమరికి ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. ఆదేశాలను పటిష్టంగా అమలుపరచాలని కోరుకుంటున్నాము. అలాగే తమరి దృష్టికి మరొక విషయం తీసుకువస్తున్నాము వేటపాలెం మండలంలోని తమ పరిధిలో ఉన్న పంచాయితీలు మరియు గ్రామ వార్డు సచివాలయాలలో దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తూ వారి కోసం కార్యాలయాలలో ర్యాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ను అమలు పరచాలని కోరుకుంటున్నాము. పై విషయాలకు సంబంధించిన అన్ని పత్రములు దీనితోపాటు జత పరచటం జరిగినదని తెలిపాము. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు ఇ రుపనీ. వెంకటేశ్వర్లు, సాలెహ, కొండలు, కృపారావు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్.



,ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, ఏప్రిల్ 2 :(జనం రిపోర్టర్) : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన స్థానిక ప్రజాప్రతినిధుల ప్రత్యేక సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన శాసన మండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్,నందిగామ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు. మార్చి నెలలో జరిగిన నందిగామ మండలం ఎంపీపీ ఉపఎన్నికలలో కూటమి కుట్ర రాజకీయాలకు ఎదురొడ్డి వైసీపీ జెండాని సగర్వంగా తలెత్తుకునేలా ఎంపీపీ పీఠాన్ని నిలబెట్టిన నందిగామ మండల ఎంపిటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధుల తో కలసి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని వారు కలిశారు.ఈ సమావేశం లో నందిగామ మండల ప్రజాప్రతినిధులను, నాయకులను జగన్మోహన్ రెడ్డి అభినందించారు.కార్యక్రమంలో నందిగామ కు నూతనంగా ఎన్నికైన ఎంపీపీ పెసరమెల్లి రమాదేవి, మాజీ ఎంపీపీ అరగెల సుందరమ్మ, ఆకుల హనుమంతరావు, జడ్పిటిసి గాదెల వెంకటేశ్వరరావు, ఎంపిటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, (జనం రిపోర్టర్) :ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. బుధవారం వీరులపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు వినతులు అందజేశారు. తాగునీటి సమస్యలు, రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావస్తున్నా గత వైసిపి పాలనలో పరిష్కారం కానీ ఎన్నో రెవెన్యూ సమస్యలతో ప్రజలు నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని రెవిన్యూ అధికారులు ఎక్కడా కూడా అలసత్వం వహించకుండా తక్షణమే సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని సూచించారు. ప్రజా దర్బార్ నందు వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు అధికారులు పాల్గొన్నారు. వీరులపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో పశువుల కొరకు ఏర్పాటుచేసిన నీటి కుంటల పనులకు అధికారులు మరియు కూటమి నేతలతో కలిసి కొబ్బరికాయ కొట్టారు.



## రోడ్డు ప్రమాదంలో - వృద్దురాలు మృతి.



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి శంకర్పల్లి (జనం రిపోర్టర్) :తేదీ: 01.04.2025 నాడు అందజా సాయంత్రం 6 గంటల సమయములో/మృతురాలు అయిన వడ్డే లక్ష్మమ్మ భర్తబీ కీ. శే. పెద్ద చంద్రయ్య, వయస్సుబీ 70 సంబీలు, వృత్తిబీ కులీ పని, నివాసంబీ గణేశ్ నగర్ కాలనీ, శంకర్ పల్లి అనే ఆమె శంకర్ పల్లి లోని చేపల మార్కెట్ వద్ద రోడ్ దాటుతుండగా, బోలెరో జీప్ నంబర్ %ఝా 28 ఎజు% 5327 జీప్ ను డ్రైవర్ అతి వేగముగా అజాగ్రత్తగా నడుపుకుంటు శంకర్ పల్లి చౌరస్తా నుండి హైదరాబాద్ రోడ్ వైపుకు వెళుతూ మృతురాలుకు టక్కరివ్వగా, బలమైన రక్త గాయములు అవగా, వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం శంకర్ పల్లిలోని గాయత్రి హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళగా, అక్కడి డ్యూటి డాక్టర్ పరీక్షించి అప్పటికే చనిపోయినది అనే చెప్పినారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టనైనది.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
గురువారం -03 -ఏప్రిల్-2025

# ప్రపంచ దంత దినోత్సవం




రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : . స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ దంత దినోత్సవం సందర్భంగా బుధవారం ర్యాలీ మరియు అవగాహన సదస్సు డూ నిర్వహించినారు దంత వైద్య నిపుణులు డాక్టర్ ఆరతి భూషణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నోటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని నోటి వ్యాధుల పట్ల అవగాహన పెంచుకోవాలని పొగాకు జరదా కైని మొదలగు వాటి జోలికి పోకుండా ఉండాలి వాటి వల్ల వివిధ నోటి క్యాన్సర్ వస్తుంది అని తెలిపారు చిన్న పిల్లలు కూడా 70 శాతం మంది ఏదో ఒక రకమైన దంత సమస్యలతో బాధపడుతున్నారు అని చెప్పారు ముందు జాగ్రత్తగా ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి దంత పరీక్షలు చేపించుకోవాలి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సుధాకర్ డాక్టర్ పృద్వి డాక్టర్ శ్వేత డాక్టర్ స్వప్న డాక్టర్ జీవన్ డాక్టర్ శివన్నారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు...

## అమ్మవారి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించిన మనాలి ఠాకూర్...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 02. రామగుండం శాసనసభ్యులు మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ భక్తి శ్రద్ధలతో శ్రీ కామాక్షి దేవి (శ్రీ మహమ్మాయిదేవి) ఏకామ్రేశ్వరాస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా అమ్మవారి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కావాల్సిన అన్ని వసతులను



అందుబాటులోకి తెచ్చేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. శ్రీ కామాక్షి దేవి కళ్యాణ మహోత్సవం భక్తులందరికీ ఒక పవిత్రమైన వేడుకగా నిలుస్తుందని, ఈ మహోత్సవంలో పాల్గొనడం తమకు ఎంతో ఆనందదాయకమని వారు తెలిపారు.కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు, నిర్వాహకులు చేపట్టిన చర్యలను వారు ప్రశంసించారు. భక్తులకు తగిన వసతులు కల్పించేందుకు తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని వారు పేర్కొన్నారు. అమ్మవారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలతో మారుమోగింది. వేలాది మంది భక్తులు హాజరై దివ్యమైన క్షణాలను అనుభవించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు మనాలి ఠాకూర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, నిర్వాహకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## 12 లక్షలతో నిర్మించిన రహదారి ప్రారంభం



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : రహదారులను అభివృద్ధి పరిచేందుకు కూటమి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ అన్నారు బుధవారం మండలంలోని తుమ్మల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రాంట్ ద్వారా 12లక్షల నిధులతో రేపల్లె రూరల్ మండలం తుమ్మల గ్రామంలో రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనగాని శివప్రసాద్, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ శ్రీ పంతాని మురళీధరరావు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## తిలక్ నగర్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో పాల్గొన్న సీపీ....

**చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు.....**

**అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిని తప్పకుండా జైలు కు పంపిస్తాం...**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా...**



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 02. రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిలక్ నగర్ లో పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన, కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొన్నారు. సీపీ కాలనీ ప్రజలతో మాట్లాడి ఈ ప్రాంతంలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏదైనా సమస్య విషయంలో డయాల్ 100 కాల్ కాని, స్థానిక పోలీసు వారికి సమస్య తెలిపినప్పుడు, సమాచారం అందించినప్పుడు మంచిర్యాల పట్టణ పోలీస్ వారు ఎలా ప్రతిస్పందిస్తున్నారని, భద్రత పరమైన విషయాలపై, పోలీసుల పనితీరుపై అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలోని రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీట్స్ లకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి ప్రస్తుత పరిస్థితి, జీవన విధానం ను అడిగి తెలుసుకుని ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా పై నిఘా, నియంత్రణలో భాగంగా తిలక్ నగర్ లోని అనుమానస్పద ప్రాంతాలను, ఇండ్లను, ఇంటి పరిసరాలను నార్కోటిక్ డాగ్ తో తనిఖీలు నిర్వహించి వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...చట్ట ప్రకారం ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా జీవించే ప్రజలకు పోలీస్ ఎప్పుడు అందుబాటులో ఉంటుంది. వారికీ సహాయ సహకారం అందిస్తాం వారికీ అండగా ఉంటాం అన్నారు. అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిని తప్పకుండా జైలుకు పంపిస్తామని సిపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్,మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్ మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్, మంచిర్యాల రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ..నిరుపేదలకు ఒక వరం..

**పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేది సన్న బియ్యం పథకం**

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం..**

**చొప్పదండీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



కరీంనగర్, ( జనం రిపోర్టర్ ) : దేశ చరిత్రలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్లవాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ పథకం పేదలకు ఒక వరమని, ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. ఇది ఒక గొప్ప అవకాశమని, ఈ పథకాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని రామడుగు మండలం వేదిర గ్రామం లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సన్న బియ్యాన్ని లబ్దిదారులకు అందించారు.

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ....

ఈ పథకం నిరుపేదలకు ఒక వరమని, ఏ ప్రభుత్వం ఉన్నా సన్నబియ్యం పథకాన్ని అమలు చేసి తీరాల్సిందేనని పేర్కొన్నారు. ఆ విధంగా పేదల కోసం పకడ్బందీగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చేసి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, ఇందుకు నిదర్శనమే సన్నబియ్యం పథకం ప్రారంభించడమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసలు కలలో ఈ పథకం అమలు అవుతుందని ఊహించలేదని, ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఏ రాష్ట్రంలోనూ ఈ పథకం అమలు కావడం లేదని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రతినెలా 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. దేశ చరిత్రలోనే ఈ పథకం విప్లవాత్మక మైనదని, పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించామన్నారు. పేదలు దొడ్డు బియ్యం తినలేరనీ, పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారని తెలిపారు. వీటన్నింటికీ ముఖ్యమంత్రి చెక్ పెట్టాలనే ఉద్దేశంతోనే ప్రతి పేదవారి ఇంటా ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీనీ ముఖ్యమంత్రి ప్రారంభించారని చెప్పారు. ఈ పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటామని తెలిపారు. శ్రీమంతుల ఇండ్లకే పరిమితం అయిన సన్నబియ్యాన్ని ముఖ్యమంత్రి ఆలోచన మేరకు పేదలకు పంపిణి చేస్తున్నా మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి తీరుతుందన్నారు. సమాజంలో అణగారిన వర్గాల వారు, రైతు కూలీలు, మహిళలు, బీసీలు, దళితులకు ఆహారం పెట్టే మంచి పథకమని, ఇది నిజమైన ఆహార భద్రత పథకం అని పేర్కొన్నారు. భారతదేశం తెలంగాణ వైపు చూసేలా ఈ పథకాన్ని అమలు చేస్తామని, ఏ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు చేయడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వనుందని, ఇది నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ....

పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేస్తామని తెలిపారు. జిల్లాలోని రేషన్ షాప్ ల ద్వారా తెల్ల కార్డుదారులకు ఇక నుంచి ప్రతి నెలా సన్న బియ్యం పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ తెలిపారు.వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో ఉన్న చౌక ధరల దుకాణాల ద్వారా ఇక నుంచి సన్న రకం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగు తుందని, దీనికీ అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను 150 కి పైగా పెంచామని పేర్కొన్నారు. పేదలందరూ సన్న బియ్యం పథకాన్ని వినియోగించు కోవాలని సూచించారు. ప్రభుత్వం పేదలకు ఆహార భద్రత కల్పిస్తుందని తెలిపారు.



# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు....

**అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు....**

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు... -పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా...**



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 02. సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమిని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-ఏప్రిల్ -2025 నుండి 01-మే -2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. భారతియ న్యాయ సంహిత 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

### డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు...

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-ఏప్రిల్ -2025 నుండి 01-మే -2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. భారతియ న్యాయ సంహిత 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు..రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఏ )నుండి (ఎఫ్ ), 22 (2) (ఏ) %ు% ( బి), %ు% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-ఏప్రిల్ -2025 ఉదయం 6:00 నుండి 01-మే - 2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము, శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# విజయవాడకు ప్రత్యేక గుర్తింపు తేవడంలో భాగస్వాములుకండి

**: బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీల్లో పాల్గొనండి**

**: పర్యాటకులను ఆకర్షించేలా టైటిల్, ట్యాగ్‌లైన్ లను సూచించండి**

**: పోటీలో విజేతలకు ప్రశంసాపత్రం, బహుమతులు అందిస్తాం**

**: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపు**



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,ఏప్రిల్ 2:(జనం రిపోర్టర్) : రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించి, సరైన గుర్తింపు తెచ్చేందుకు బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలను నిర్వహిస్తున్నామని.. ఔత్సాహికులు విజయవాడ నగరంపై ఉన్న ఆసక్తిని, ఆలోచనలను ప్రతిబింబించేలా టైటిల్, ట్యాగ్‌లైన్‌లను సూచించాలని, పోటీలో విజేతలకు ప్రశంసాపత్రం, బహుమతులు అందజేస్తామని ఔత్సాహికులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.విజయవాడ నగరానికి బ్రాండ్ ఇమేజ్ టైటిల్, ట్యాగ్‌లైన్ ను ఆహ్వానిస్తూ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ బుధవారం ప్రకటన విడుదల చేశారు. భౌగోళికంగా, చారిత్రకంగా విద్య, వైద్య, పారిశ్రామిక, సాంస్కృతిక కళా రంగాల్లో గుర్తింపు పొందిన విజయవాడ నగరం రాజధాని అమరావతికి ముఖద్వారం కావడంతో మరింత ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. అమరావతి నగరాన్ని దేశవిదేశాల పర్యాటకులు సందర్శిస్తున్న తరుణంలో విజయవాడకు ఒక బ్రాండ్ ఇమేజ్ సంతరించుకునేలా బ్రాండ్ టైటిల్‌ను పెట్టాలన్న ఆలోచన రావడం జరిగిందన్నారు. ఈ ఆలోచనను ఆచరణలో పెట్టి, అత్యుత్తమ బ్రాండ్ టైటిల్‌తో నగరానికి గుర్తింపు తెచ్చేందుకు బ్రాండ్ టైటిల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ నగర ప్రజలతో ఇతర ప్రాంతాల వారు సైతం ఈ పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నామన్నారు. విజయవాడ నగరంపై మంచి ఆలోచన, ఆసక్తి కలిగిన ఔత్సాహికులు వారి ఆలోచనలకు పదునుపెట్టి బ్రాండ్ టైటిల్, ట్యాగ్‌లైన్‌ను సూచించాలని పిలుపునిచ్చారు. ఉదాహరణకు కేరళ-గాడ్స్ వోన్ కంట్రీ, బెంగళూరు - సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా, జైపూర్ - పింక్ సిటీగా గుర్తింపు పొందిన తరహాలో విజయవాడ కూడా ప్రత్యేక గుర్తింపు పొందేలా టైటిల్ ఉండాలన్నారు. టైటిల్ సూచించడానికి గల కారణాలు, ఆలోచనలను స్పష్టంగా తెలియజేయాలన్నారు. టైటిల్ పోటీ అనంతరం లోగో రూపకల్పనపైనా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. బ్రాండ్ టైటిల్‌ను సూచించడం సువర్ణావకాశమని, బహుమతులు గెలుపొందడంతో పాటు టైటిల్ సూచించిన వారి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బ్రాండ్ టైటిల్, ట్యాగ్‌లైన్‌ను %దీత్తుఅఎజయిఘుఎశీఎజూ.ఎశీశ్రీశ్రీవవ్‌శీతీత్‌తీఎఅర్‌ఎస్త్రఘుఅశ్రీ.ఎశీ ఎ% మెయిల్ ఐడీకి పంపాలని, దీంతో పాటు పంపిన వారి పేరు, చిరునామా, మొబైల్ నంబరును తెలియజేయాలన్నారు. పోటీల్లో ఉత్తమ టైటిల్, ట్యాగ్‌లైన్‌ను ఎంపిక చేసి, విజేతలకు ప్రశంసాపత్రం, బహుమతులను అధికారికంగా అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.(డీఐపీఆర్‌వో, ఐ అండ్ పీఆర్, ఎన్‌టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

## రాజీవ్ యువ వికాసం పథకం ధరఖాస్తులు స్వీకరణ.....

### రామగుండం నగర పాలక సంస్థ

### కార్యాలయం మెప్మా విభాగంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు...



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 02. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ధరఖాస్తులు స్వీకరించడానికి, రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం మెప్మా విభాగంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు ప్రత్యేకాధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , కమిషనర్ ఎఫ్ ఎ సి, అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవడానికై ఎస్ సి , ఎస్ టి , బి సి , మైనారిటీ , ఇ బి సి ( ఇ డబ్లు ఎస్ ) కార్పొరేషన్ ల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకానికి ధరఖాస్తు చేసుకోవడానికి, ఈ నెల 14వ. తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆన్ లైన్ లో ఓ బి ఎం ఎం ఎస్ వెబ్ సైట్ ఎచ్ టి టి పి ఎస్://టి జి ఓ బి ఎం ఎం ఎస్. సి జి జి. జి ఓ వి. ఐ ఎన్ లో ధరఖాస్తు సమర్పించి, హార్డు కాపీలను నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో అందజేయాలని తెలిపారు. ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోలేని వారు నిర్ణీత ప్రోఫార్మా లో ధరఖాస్తు పూరించి ఆధార్ , రేషన్ కార్డు, తాజా ఆదాయ ధృవీకరణ పత్రం , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం , పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జత చేసి నేరుగా అందించినా నగర పాలక సంస్థ కార్యాలయంలో స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.రవాణా వాహనాల యూనిట్ల కు ధరఖాస్తు చేసుకునేవారు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ , వ్యవసాయ రంగ యూనిట్లకు ధరఖాస్తు చేసుకునే వారు పట్టా పాసు పుస్తకం , వికలాంగులైతే సదరమ్ ధ్రువీకరణ పత్రాలు అదనంగా జత చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ పథకానికి ధరఖాస్తు చేసుకోవడానికి 21 నుండి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు అర్హులు కాగా వ్యవసాయ యూనిట్లు స్థాపించుకునే వారికి 60 ఏళ్ల వరకు అవకాశం ఉందని తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ధరఖాస్తు చేసుకునేవారి కుటుంబ వార్షికాదాయం రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. యాభయ్ వేల లోపు యూనిట్లకు వంద శాతం , లక్ష లోపు యూనిట్లకు 90 శాతం , రెండు లక్షల లోపు యూనిట్లకు ఎనభై శాతం , నాలుగు లక్షల లోపు యూనిట్లకు డెబ్బది శాతం సబ్సిడీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. యూనిట్ వ్యయంలో సబ్సిడీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణం గా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే ధరఖాస్తు చేసుకొని ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గోదావరిఖని శ్రీ కోదండ రామాలయాన్ని సందర్శించి, భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న మనాలి ఠాకూర్...





రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 02. రామగుండం శాసనసభ్యులు మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ గోదావరిఖని లోని శ్రీ కోదండ రామాలయాన్ని సందర్శించి, భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఆలయంలో వెలసిన శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక అభిషేకం, పూజ కార్యక్రమాలను నిర్వహించి భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం, రామాలయంలో ప్రతీ ఏటా వైభవంగా నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. ఆలయ అధికారులతో పాటు భక్తులతో చర్చించి, ఏర్పాట్లను పర్యవేక్షించి, కల్యాణోత్సవం మరింత భక్తిశ్రద్ధలతో జరిగేలా అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, శ్రీ సీతారాముల కల్యాణం భక్తులకు విశేషమైన మాంగల్య మహోత్సవం అని, ఇందులో ప్రతి భక్తుడు పాల్గొని దేవతా కృపను పొందాలని ఆకాంక్షించారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అన్నిస్థాయిల్లో సమర్థవంతమైన ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పని చేస్తా జగనన్నకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన



సింగనమల(జనం రిపోర్టర్) :వైఎస్సార్సీపీ ఎన్ఆర్ఐ వింగ్ కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబ శివారెడ్డివైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లి పార్టీ కార్యాలయంలో స్వయంగా కలసి వైఎస్సార్సీపీ ఎన్.ఆర్.ఐ వింగ్ కో- ఆర్డినేటర్ పదవిని ఇవ్వడం పట్ల ఆలూరు సాంబ శివారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఎన్.ఆర్.ఐ వింగ్ కో- ఆర్డినేటర్ మాట్లాడుతూ..వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభమైన తొలి రోజు నుండి, జగనన్న నాయకత్వంపై నమ్మకం పెట్టుకుని, నిరంతరంగా పార్టీ కార్యాచరణలో పాల్గొంటూ, అంకితభావంతో పనిచేశానన్నారు. తన రాజకీయ జీవితం మొత్తాన్ని అధినేత జగనన్న ప్రజా సంక్షేమ దిశలో సాగించిన పోరాటానికి అంకితం చేశానన్నారు. ఈ బాధ్యత నాకు పెద్ద గౌరవంగా, అలాగే కొత్త బాధ్యతగా భావిస్తున్నాను. ఇప్పుడు ఎన్.ఆర్.ఐ వింగ్ బాధ్యతను తీసుకున్న తరువాత, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైఎస్సార్సీపీ అభిమానులను ఒకే తాటి పైకి తీసుకురావడానికి అదే నిబద్ధతతో కష్టపడి పని చేస్తానని చెప్పడం జరిగింది.

## జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయా లని స్పీకర్ కి టీయస్ యూటీఎఫ్విన‌తి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :వికారాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఏడి సూపరింటెండెంట్ 2 పోస్టులు మరియు సీనియర్ అసిస్టెంట్ జూనియర్ పోస్టులను భర్తీ చేయుటకు చర్యలు తీసుకోవాలని టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం జిల్లా కార్యదర్శి పవన్ కుమార్, వినోద్ కుమార్ ఈరోజు తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖలో ఉద్యోగ, ఉపాధ్యాయులు 7,000 మందికి పైగా వారి సమస్యలు పరిష్కరించడానికి వికారాబాద్ జిల్లా జిల్లా విద్యాశాఖలో 14 పోస్టులకు గాను 6 ఆరుగురు మాత్రమే పనిచేస్తున్నారని 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతుందని జాప్యాన్ని నివారిం చాలని స్పీకర్ తగిన చర్యలు తీసుకొని వెంటనే పోస్టులను,భర్తీనీ శాశ్వతం గాని, డిప్యూటేషన్ ద్వారా గాని భర్తీ చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని డి .యస్ . ఇ ని ఆదేశించాలని కోరగా స్పీకర్ స్పందిస్తూ డి యస్.ఇ తో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారనీ తెలిపారు సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో వంద శాతం సాధారణ డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకుంటాం..



సింగనమల(జనం రిపోర్టర్) :.మెడికల్ ఆఫీసర్ రోహినాథ్ ప్రభుత్వ ఆసుపత్రులలో 100 శాతం సాధన డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకుంటామని సీహెచ్ సీ వైద్య అధికారి డాక్టర్ రోహినాథ్ తెలియజేశారు.శింగనమల సీహెచ్ సీ వైద్యశాలలో ఎర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ రోహినాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపీలు, మాతా శిశు సేవలు పెంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్గా పరీక్షలు నిర్వహించి వంద శాతం సాధారణ డెలివరీలు జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రతి చెకప్, ప్రపవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చూడాలని ఇందుకు గాను క్షేత్రస్థాయిలో తరిమెల పీహెచ్ సీ వైద్యఅధికారి డాక్టర్ శంకర్ నాయక్ మరియు డాక్టర్లు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.ప్రతి గర్భిణి మహిళలకు ప్రతి సోమ,శుక్రవారాలు రెండు రోజులు పరీక్షలు అందుబాటులోకి తీసుకవస్తామని తెలియజేశారు.మండలంలో మాత శిశు సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్ష లు,100 శాతం సాధారణ కాన్పులు,వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పూర్తిగా సాధిస్తామని తెలిపారు.

## బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడని అన్నారు.



ఎటువంటి అండదండలు లేకుండా బడుగు కులాలను ఏకం చేసి భూస్వాములు, మొగల్ లు శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డిబీసీడిఓకె ఉపేందర్, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి అధికారులు మల్లేశం, కమలాకర్ రెడ్డి, డిపిఓ జయసుధ, డిఎంహెచ్ వెంకటరమణ, మిషన్ భగీరథ ఇఇ చల్మారెడ్డి, జిల్లా ఏబీసీడిఓ భీమరాజు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రీ సర్వేను సద్వినియోగం చేసుకోండి.




మొగల్తూరు, ఏప్రిల్ 2 జనం రిపోర్టర్: ప్రస్తుత సాంకేతిక మరియు ఆదునీకరణ ప్రమాణాలకు అనుగుణంగా , ఆధునీకరిస్తూ చేపట్టిన రీ సర్వేను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నరసాపురం ఆర్డీవో దాసి రాజు సూచించారు.. మొగల్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం మొగల్తూరు, రామన్నపాలెం గ్రామాలకు సంబంధించి రీ సర్వే ప్రాజెక్టుపై నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ముందుగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రికార్డులను ఆదునీకరిస్తూ భూ యజమానులకు న్యాయం చేయడం కోసం రీ సర్వే చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేను వినియోగించుకోవాలన్నారు. రీ సర్వే చేపడుతున్న గ్రామాల్లోని రైతులకు భూ యజమానులకు నోటీస్ లేదా ఫోన్ లేదా వాట్సాప్ సందేశం ద్వారా తెలియపర్చడం జరుగుతుందన్నారు. మీ భూములకు సంబంధించిన సమస్యలను సర్వేయర్ ఆర్.ఐ. రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ రికార్డులను సవరణ చేసి అధికారులకు అందచేయడం జరుగుతుందన్నారు. రైతులు భూ సర్వేను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను భూ వివాదాలను పరిష్కరిం చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు, రామన్నపాలెం గ్రామ సర్పంచ్లు పడవల మేరీ, బందెల ఎలిషా, తహసీల్దార్ రాజ్ కిషోర్, సర్వేయర్ డిటీ నాగేశ్వరరావు, రైతులు , యాతం చంటి, ముక్కు పుల్లయ్య నాయుడు, అయితం ధనలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు..!!






వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 2 (జనం రిపోర్టర్) వికారాబాద్ బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడని అన్నారు. ఎటువంటి అండదండలు లేకుండా బడుగు కులాలను ఏకం చేసి భూస్వాములు, మొగల్ లు శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డిబీసీడిఓకె ఉపేందర్, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి అధికారులు మల్లేశం, కమలాకర్ రెడ్డి, డిపిఓ జయసుధ, డిఎంహెచ్ వెంకటరమణ, మిషన్ భగీరథ ఇఇ చల్మారెడ్డి, జిల్లా ఏబీసీడిఓ భీమరాజు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి ప్రజాదర్బార్. ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి



రాజవొమ్మంగి,రంపచోడవరం ఏప్రిల్ 2 జనం రిపోర్టర్,అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రంపచోడవరం ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే శిరీష దేవి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎటపాక,విఆర్ పురం,దేవీపట్నం,అడ్డతీగల, గంగవరం, రంపచోడవరం, రాజవొమ్మంగి,మారేడుమిల్లి మండలాల నుంచి ప్రజలు వచ్చి వారి సమస్యలు ఆమెకు తెలిపారు రంపచోడవరం గ్రామంలో ముతా దారి వీధికి సిసి రోడ్డు మంజూరుకు,అడ్డతీగల మండలం చాపరాయి గ్రామానికి నూతనంగా కరెంటు స్థంబాలు,ఎటపాక కృష్ణవరంలో కల్వర్టు,పూడిక తీత, అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణ పలు సమస్యలపై దరఖాస్తులు అందించడం జరిగిందని ఆమె తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల వద్ద నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి,వాటి సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడుతానని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు,పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్,మాజీ మండల అధ్యక్షులు అడబాల బాపిరాజు,క్లస్టర్ ఇన్చార్జి కారం సింహాచలం,యూనిట్ ఇంచార్జి సిద్ధా వెంకన్న, ప్రసాద్,మాజీ చర్పంచ్ వై నిరంజనీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మామిడి తోట భహిరంగ వేలంపాటను అడ్డుకున్న ఆదివాసీ రైతులు

### కనీస సమాచారం ఇవ్వట్లేదని గిరిజన రైతుల ఆవేదన



కుక్కునూరు (జనం రిపోర్టర్) : కుకునూరు మండలం తహసీల్దారు కార్యాలయం నుండి 29 - 3- 2025 న పత్రిక ప్రకటన ద్వారా పెదరాయిగూడెం గ్రామ శివారు వెంకటాపురం గ్రామం బూరుగువాయి గ్రామ రైతులకు సంబందించిన మామిడి తోట ఆర్ఎస్ నెంబర్ 147 లో 18 ఎకరాల భూమియందు మామిడి తోట కలదు, తోటలో సుమారు 350 నుండి 400 చెట్లు ఉన్న తోటను బుధవారం కుక్కునూరు మండలం పెదరాయి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయం నందు వేలంపాట నిర్వహించే సమయంలో ఆదివాసీ నాయకులు మరియు ఆదివాసి రైతులు ఈ వేలంపాటను నిలిపి వేయాలంటూ ఆందోళన వ్యక్తం చేశారు,గతంలో ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉన్న భూమికి నష్టపరిహారం అందివ్వగా భూమిలో చెట్లకు మాత్రం ఎలాంటి పరిహారం చెల్లించలేదని కాబట్టి మిగులు భూమిలో మామిడి తోటని తామే ఫల సాయాన్ని పొందుతామని లేదా కుక్కునూరు మండలంలో ఉన్న భూములకి నష్టపరిహారం ఇవ్వగా రైతులు ఎవరి భూములు వారే సాగు చేసుకుంటున్నారు కాబట్టి ఈ యొక్క మామిడి తోట మీద మాకే హక్కు ఉంటుందని, జామాయిల్ తోటలు, మిర్చి, వరి ఇలా అన్ని రకాలు గా సాగు చేసుకుంటున్నారు కాబట్టి ఒకవేళ వేలం పాట వేస్తే మండలంలో ఉన్న అన్ని భూములలో ఉన్న తోటలకు పంటలకు వేలం వెయ్యాలని మండలంలో ఎక్కడా లేని ఆంక్షలు మా గిరిజనులకే ఎందుకని, మా గ్రామ రైతులకు మాత్రమే ఎందుకని ఉధ్యానవన అధికారులను నిలదీశారు,గత ప్రభుత్వంలో కూడా నష్టపోయిన గిరిజనులు అదే తోటను స్వాధీన పరుచుకోవడం జరిగిందని నేటి నుండి ఇలా జరగడానికి వీలు లేదు అంటూ గిరిజన రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పీసా చట్టం 1996 నియమాలు పాటించలేదని పీసా 1996 ప్రకారం వేలంపాట నిర్వహణకు ఇలాంటి అనుమతులు ఉండవని,ఆర్ అండ్ ఆర్ నష్టపరిహారం సేకరించిన భూమిలో పీసా 1996 గ్రామ సభ తీర్మానం లేకుండా ఎటువంటి కార్యక్రమాలు చేయరాదని 5 వ షెడ్యూల్ ప్రాంతంలో మాత్రమే హక్కులు ఉంటాయి అని ఈరోజు జరిగిన వేలం పాటను నిలుపుదల చేసి పీసా 1996 ప్రకారం గ్రామ సభ ద్వారా ఆదివాసీ సమాజానికి స్థిరమైన జీవనోపాధిని కల్పించే విధంగా పీసా గ్రామ సభ ద్వారా అనుమతులు మంజూరు చేయాలని ఉద్యానవన శాఖ అధికారి జీలుగుమిల్లి వారికి గిరిజన రైతులు ఆదివాసి సంఘాలు సర్పంచ్ కుంజా, వెంకటమ్మ ఆధ్వర్యంలో ధ్రువీకరణ పత్రాలు సదరు అధికారులకు ఇవ్వడం జరిగింది,వేలానికి అధికారులు నవీన ,బాలాజీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కూరం సంజీవరావు, పైదా పరమేశ్వర రావు, చిన్నబాబు, కుంజా భద్రం, బిట్ట శివ, పాయం సత్యనారాయణ, కె వి ఎన్, దొర ,కుంజ రమేష్ మరియు రైతులు పాల్గొన్నారు

## ఆంగ్ల ఉపాధ్యాయుడు పదవీ విరమణ సన్మానించినఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు



నందలూరు, (జనం రిపోర్టర్) : మండలంలోని నాగిరెడ్డిపల్లి బాలికల జూనియర్ కళాశాల (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్) లో ఆంగ్ల అధ్యాపకులుగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన డాక్టర్ మీసరగండ నాగేంద్ర ప్రసాద్ బుధవారం ఘన సన్మానం అందుకున్నారు.పాఠశాలప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి ఆధ్వర్యంలో జరిగిన పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు నాగేంద్ర ప్రసాద్ శ్రీదేవి దంపతులను శాలువా, గజమాలలు, జ్ఞాపికలు, పంచరత్న పద్యాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాయామ విద్య పరిశీలకులు భానుమూర్తి రాజు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు సుబ్రహ్మణ్యం రాజు,రాష్ట్రప్రధానోపాధ్యాయుల సంఘం మాజీ అధ్యక్షులు జీవీ నారాయణరెడ్డి, నందలూరు, రాజంపేట, పుల్లంపేట, ఒంటిమిట్ట మండలాలకు చెందిన విద్యాశాఖ అధికారులు నాగయ్య, అనంతకృష్ణ, రఘునాథరాజు, చక్రధర రాజు, ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు రమణయ్య శెట్టి, శివరామ ప్రసాద్, సుచరిత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు, శివ మోహన్, పరిసర మండలాలకు చెందిన ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు ఆయన కుటుంబ సభ్యులు, విద్యార్థులు బంధుమిత్రులు హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలుగు పండితులు, కవి, గంగనపల్లి వెంకటరమణ రచించిన పంచరత్న పద్యాలను సభాముఖంగా ఆలపించగా ప్రధానోపాధ్యాయురాలు, ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కలిసి జ్ఞాపికను అందించారు.

## నార్పల మండల కేంద్రంలో తిక్కయ్య స్వామి 101 ఆరాధన మహోత్సవం సందర్భంగా



### ఉట్లపరుష కార్యక్రమం జరిగిన సంగతి అందరికీ విధితమే!

(జనం రిపోర్టర్) : నార్పల కు చెందిన సుంకులమ్మ వీధికి చెందిన చిలమకూరు రామకృష్ణ అనే వ్యక్తి ఉట్ల మామ ఎక్కి అందరినీ అద్భుత పరిచాడు. ఉట్ల మాను ఎక్కిన రామకృష్ణ, మొదటగా టెంకాయ కొట్టిన అశోక్ తిక్కయ్య స్వామి ఆలయ సేవకులు సన్మానించి బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ సుప్రియ, ఉప సర్పంచ్ శ్రీరాములు, సుబ్బయ్య, బొందలవాడ రంగయ్య, మనీలా శివయ్య, చికెన్ గోపాల్, కొట్టం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నార్పల లో కన్నుల పండుగగా ఉట్లపరస మహోత్సవం



నార్పల(జనం రిపోర్టర్) : మండల కేంద్రంలో వెలసిన శ్రీ తిక్క స్వామి ఆలయం నందు 101 వ సంవత్సర ఉట్ల పరుస మహోత్సవంను కన్నుల పండుగగా గ్రామ పెద్దల సహకారంతో మరియు ఆలయ కమిటీ సభ్యులచే నిర్వహించారు. వేకువజాము నుంచి శ్రీ తిక్క స్వాముల వారికి పంచామృత అభిషేకము, జలాభిషేకముతో పూజలు నిర్వహింపగా, పూల అలంకరణ తో శ్రీ తిక్క స్వామి వారిని అత్యంత ఆకర్షణ అలంకరించడం విశేషం. స్వామివారి సందర్శనకు పలువురి ప్రభుత్వ అధికారులతో పాటు, రాజకీయ నాయకులు, చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు సందర్శించుకున్నారు. మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో ఉట్ల పరస మహోత్సవం ప్రారంభమవగా, ఇందులో ఉట్ల మాను టెంకాయను కట్టెలతో కొట్టే ఆటలో చిలమకూరి అశోక్ టెంకాయలు కొట్టి విజేతగా నిలవగా, తదుపరి ఒట్లమానును చిలమకూరి రామకృష్ణ ఎక్కి విజేతగా నిలవడం విశేషం. ఈ మహోత్సవాన్ని తిలకించడానికి నార్పల మండల చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి చిన్న పెద్ద వయసుతో తారతమ్యం లేకుండా తరలి రావడం గమనార్హం. విశేషంగా తరలి వచ్చిన భక్తాదులందరికీ పలువురు దాతలు ప్రసాదాలు, చల్లని మజ్జిగ, చల్లని నీళ్లను వితరణ చేయటం విశేషం. ఈ మహోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన ఆశేష జనవాహినికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల ఎస్సై సాగర్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలను చేపట్టారు.

## చేంజ్ లర్నింగ్ అకాడమీ జిల్లాస్థాయి పోటీల్లో సత్తాచాటిన 'సరస్వతి'



రామడుగు,(జనం రిపోర్టర్) : కరీంనగర్ పట్టణంలో చేంజ్ లర్నింగ్ అకాడమీ మార్చి 31న నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు సత్తాచాటినట్లు స్కూ హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. రూబిక్ క్యూబ్ సీనియర్స్ విభాగంలో డి.రాము, జూనియర్స్ విభాగంలో టి.సుషాంత్, చెస్ కాంపిటేషన్ సీనియర్స్ విభాగంలో బి.విష్ణుప్రియ, జూనియర్స్ విభాగంలో ఎస్.రిషిత్ ఫస్ట్ ప్రైజ్, నిట్టు వంశీధర్ సెకండ్ ప్రైజ్, శ్లోకాల పోటీలు సీనియర్స్ విభాగంలో గుంటి శ్రీవర్ధన్, జూనియర్స్ విభాగంలో గురుదీప్, పాటల పోటీల్లో పి.అక్షయ, పియానో పోటీలు సీనియర్స్ విభాగంలో దైవాల వశిష్ట్, జూనియర్స్ విభాగంలో కె.గురుదీప్, కంప్యూటర్ అసెంబుల్లో బి.అక్షిత్ ఫస్ట్ప్రైజ్ సాధించినట్లు పేర్కొన్నారు. జిల్లాస్థాయి పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులను స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ అభినందించారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు




చొప్పదండి, (జనం రిపోర్టర్) : గౌడ జాతి ముద్దు బిడ్డ బహుజన చక్రవర్తి బానిసత్వానికి వ్యతిరేకంగా మొఘలుల సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోట ను ఏలిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా చొప్పదండి గౌడ సంఘం అధ్యక్షులు పెరుమండ్ల గంగయ్య గౌడ్ ఆధ్వర్యం లో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద గౌడ నాయకులతో కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఇట్టి కార్యక్రమం లో చెపురి సత్యనారాయణ గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్,బోడిగే నంది గౌడ్, భైరగోని కిట్టు గౌడ్, పెరుమండ్ల రవీందర్ గౌడ్, బురుగు కుమారస్వామి గౌడ్, గౌడ యువజన సంఘం అధ్యక్షులు బొడిగె గంగరాజు గౌడ్,పెరుమాండ్ల వెంకటరాములు గౌడ్, బొడిగె తిరుపతి గౌడ్, బోడిగె రమేష్ గౌడ్,జగిరి మల్లేష్ గౌడ్, చేపూరి శ్రీను గౌడ్, చేపురి నారాయణ గౌడ్ బొడిగె రవి గౌడ్,గౌడ యువజన నాయకులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, గుర్రం సాయి కృష్ణ గౌడ్, బత్తిని ప్రశాంత్ గౌడ్, జాగిరి సాగర్ గౌడ్, కోటగిరి ప్రశాంత్ గౌడ్,పొడల సతీష్ గౌడ్, బట్టు నరేష్ గౌడ్, బొడిగె యుగంధర్ గౌడ్, అజయ్ గౌడ్, జాగిరి సాయి గణేష్ గౌడ్ పాల్గొన్నారు.

## ఆదర్శం మాయకుంట్ల వెంకటలక్ష్మి ఔదార్యం.



నార్పల(జనం రిపోర్టర్) : పుట్టెడు దుఃఖంలో కూడా తన భర్త నేత్రాలనుదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచింది ఈ మానవతామూర్తి.నార్పల గ్రామానికి చెందిన మాయకుంట్ల నాగరాజు గారు గుండెపోటుతో కన్నుమూశారు. దీంతో ఆయన నేత్రాలను దానం చేయాలని నాగరాజు గారి సతీమణి వెంకటలక్ష్మి గారిని పిరమిడ్ ధ్యాన కేంద్ర సభ్యులు సంప్రదించగా వెంటనే తన గొప్ప మనసుతో అంగీకరించి నేత్రదానం చేశారు.ప్రతి ఒక్కరూ ఇలా నేత్రదానానికి ముందుకు రావాలని పిరమిడ్ ధ్యాన కేంద్ర సభ్యులు గవ్వల శివ, ఈడిగ శ్రీధర్ కోరారు. కంటి చూపు లేక వేలాదిమంది ఇబ్బంది పడుతున్నారు. మరణానంతరం మట్టిలో కలిసిపోయే కళ్ళను దానం చేయడం వల్ల అందత్వం లేని భారతదేశ అన్ని సృష్టించవచ్చని వారు తెలిపారు.నేత్రదానం చేయదలచిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ 9440839043 9493343964

## ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం.. కాపాడేందుకు విగ్రహ ప్రతిమలు...



రామడుగు,(జనం రిపోర్టర్) : రామడుగు మండలంలోని ఓ గ్రామంలో అదే గ్రామానికి చెందిన వ్యక్తి ప్రభుత్వ భూమి కబ్జా చేసేందుకు యత్నించగా గ్రామస్తులు అందరూ కలిసి ప్రభుత్వ భూమిలో దేవతల విగ్రహాలను గ్రామస్తులు ఏర్పాటు చేశారు.ఈ ప్రభుత్వ భూమి కబ్జాకు ఎత్తించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన జరిగింది.. వివరాలలోకి వెళితే రామడుగు మండలం వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీకి అనుబంధంగా ఉన్న కిష్టం పల్లి గ్రామంలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కబ్జా చేసేందుకు యత్నించారు.. గ్రామంలోని ఒక సర్వే నెంబర్లో తొమ్మిది ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది.. ఈ భూమిని లక్ష్మీపూర్ పంప్ హౌస్ నిర్మాణం జరిగిన సమయంలో మెగా కంపెనీ ఈ భూమిలో మట్టిని పోసేందుకు ప్రభుత్వం నుండి అనుమతి పొందింది. నిర్మాణం పూర్తయిన ఇదే గ్రామానికి చెందిన లచ్చయ్య గతంలో ఇదే భూమిని కబ్జా చేసేందుకు చదును చేస్తున్న సమయంలో గ్రామస్తులు అందరూ కలిసి ఆయనను అడ్డుకున్నారు.. ఈ ఘటనలో స్థానిక పోలీస్ స్టేషన్లో గ్రామస్తులపై ఆయన వ్యక్తి ఫిర్యాదు చేయడంతో 42 మంది పై కేసులు నమోదయ్యాయి. ఈ ఘటన ఇలా ఉండగా గత నాలుగు రోజుల క్రితం గ్రామంలో మళ్లీ అదే భూమిని కబ్జా చేసేందుకు అదే వ్యక్తి ప్రయత్నించడంతో గ్రామస్తులంతా మూకుమ్మడిగా కలిసి అదే స్థలంలో శివలింగాల దేవతల విగ్రహాలను నెలకొల్పారు.. దీంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొవడంతో సమస్య పోలీస్ స్టేషన్ కు వరకు వెళ్లినట్లు తెలిసింది.

## క్లీన్ మొగల్తూరు కార్యచరణ ప్రారంభం.



మొగల్తూరు. ఏప్రిల్ 2 జనం రిపోర్టర్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చొరవతో చేపట్టిన క్లీన్ మొగల్తూరు కార్యచరణకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఈనెల 1వ తేదిన మండల స్థాయి అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ పేషీ నుండి చెత్త సమస్య పరిష్కారం చూపుతూ కార్యచరణ రూపొందించాలని వచ్చిన ఆదేశాలు తో మొగల్తూరులో డంప్ చేసిన చెత్తను ప్రత్యేక టిప్పర్ లారీలతో నరసాపురం తరలింపు పనులు బుధవారం చేపట్టారు. మొగల్తూరులో డంపింగ్ యార్డ్ లేక రహదారి, చెరువుల వెంబడి డంప్ చేసిన చెత్త సమస్యను పరిష్కరించాలని గత నెల 28న గ్రామాభివృద్ధి సభలో రైతు కొత్తపల్లి చిరంజీవి రాష్ట్ర పంచాయతీరాజ్ కమీషనర్ కృష్ణ తేజ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఈసమస్యను కృష్ణ తేజ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి సమస్య పరిష్కరించాలని సూచించడంతో బుధవారం రెండు భారీ టిప్పరు లారీలను స్వచ్ఛ ఆంధ్ర పథకం నుండి మొగల్తూరు పంపించి నరసాపురం తరలింపు పనులు చేపట్టారు. మొగల్తూరులో గల డంప్ చేసిన చెత్తను పూర్తి స్థాయిలో గురువారం నుండి మరిన్ని ఎక్కువ టిప్పర్ లారీలు వినియోగించి తరలించేలా ఏర్పాట్లు చేశారు. నరసాపురంలో ఈచెత్తను ఐదు కేటగిరిలుగా వేరు చేసి స్వచ్ఛ ఆంధ్ర సిబ్బంది వినియోగంలోకి తీసుకువస్తారని స్వచ్ఛ ఆంధ్ర సూపర్ వైజర్లు ఎం. శ్రీనివాస్, బి.వెంకటేష్ లు తెలి పారు. స్వచ్ఛ ఆంధ్ర పథకం నుండి రవాణా ఖర్చులు పెట్టుకుని చెత్త తరలిస్తారని కేవలం చెత్తను ప్రాక్లెయిన్లో ఎగుమతి ఖర్చు మాత్రమే గ్రామ పంచాయతీ భరించాల్సి ఉందని ఈవోపీఆర్డీ నవీన్ కిరణ్, పంచాయతీ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావులు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి చొరవతో ఆక్వా చెరువులు, రహదారి వెంబడి డంప్ చేసిన చెత్తకు పరిష్కార మార్గం కలగడంతో రైతులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఈనెల మూడవ తేదీ నుండి పొన్నూరులో ప్రత్యేక ఆధార్ క్యాంపులు..



పొన్నూరు(జనం రిపోర్టర్) : పొన్నూరు పురపాలక సంఘ పరిధిలో ఈనెల3 వ తేదీ నుండి 5 మరియు 8 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు ఉదయం 10:00 గం. నుండి సాయంత్రం 05:00 వరకు పట్టణంలోని 17 సచివాలయాల పరిధిలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించబడునని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని ప్రజలు ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్రలో పురుమళ్ళ



కరీంనగర, (జనం రిపోర్టర్) : కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం, కొత్తపల్లి మండలంలోని, కమాన్ పూర్ గ్రామంలో.... జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్, కరీంనగర్ సుడా చైర్మన్ కొమటి రెడ్డి నరేందర్ రెడ్డి, కొత్తపల్లి మండల కో-ఆర్డినేటర్ కర్ర సత్యప్రసన్నా రెడ్డి ల తో.. కలిసి పాదయాత్ర చేస్తూ... ప్రజలను కలుస్తూ... వారి సమస్యలను తెలుసుకుంటూ, గాంధీజి, అంబేద్కర్ ఆశయాలు రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమౌతుందని తెలుపుతూ..... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఈ 16 నెలల్లో... చేసిన, ఇచ్చిన సంక్షేమ పథకాల గురించి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ పురుమల్ల శ్రీనివాస్ ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా... ఆయన మాట్లాడుతూ.... రాజ్యాంగం అనేది.. భారత పౌరులందరి హక్కు, అందరిని ఒకతాటి పై నడిపించడానికి రూపొందించినది. స్వాతంత్రం కోసం ఆ మహానియుడు గాంధీ పోరాడుతే.... హక్కుల కోసం అంబేద్కర్ గారు పోరాడి ఈ రాజ్యాంగాన్ని నిర్మించారు. అంతే కాకుండా... స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో... బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, కరీంనగర్ డిసిసి ఉపాధ్యక్షులు మదుపు మోహన్, గ్రామ శాఖ అధ్యక్షులు రుద్ర మనోహర్, వివిధ గ్రామాల అధ్యక్షులు, కరీంనగర్ డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ అనీమియా బాధితులకు ఎన్టీఆర్ భరోసా అందజేత.

### తెదేపా పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్) : అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయితీ కిమ్మలగడ్డ గ్రామానికి చెందిన జంపా చిన్నబ్బాయి తన ఇరువురి పిల్లలు సికిల్ సెల్ అనీమియా వ్యాధితో బాధపడుతున్నారు.వీరికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,నియోజక వర్గ ఎమ్మెల్యే శిరీషదేవి ల ఆదేశాల మేరకు ఒకరికి 10 వేలు చొప్పున ముగ్గరికి మూడు నెలలకు 90 వేల రూపాయలు పెన్షన్ ను టీడీపీ మండల అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు మంగళవారం అందజేసారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే,పంచాయితీ ప్రెసిడెంట్ లకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ,సచివాలయ సిబ్బంది,స్థానికులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

## బండి రజనీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి





హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం బైరాన్ పల్లి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు డా. బండి రజిని కుమార్ మాతృమూర్తి బండి సారమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్ రావు,ఈ సందర్భంగా బిఆర్ఎస్ బృందం రజిని కుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారుఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, వై. సతీష్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బొల్లికొండ వీరేందర్, నయీం, రవి,బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్, కేయూ అధ్యక్షులు ప్రశాంత్, ఇంచార్జి జెట్టి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల అదుపులో మట్కా జూదం నిర్వాహకురాలు..




పొన్నూరు (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో నిషేధిత మట్కా జూదం నిర్వహిస్తున్న ఓ మహిళను పొన్నూరు పోలీసులు బుధవారం అరెస్టు చేసినట్లు సమాచారం. గత కొన్ని సంవత్సరాలుగా ఎదేచ్ఛగా నిషేదిత మట్కా జూదం ఆడుతూ పోలీసులను ముప్పతిప్పలు పెడుతున్న ఓ మహిళ నిర్వాహకురాలిని పోలీసులు వలపన్నీ ప్రత్యేక దళం తో అర్బన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నిర్వాహకురాలి తోపాటు మట్కా జూదం ఆడుతున్న మరో ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. నిషేధిత జూదం వెనుక ఎవరెవరి హస్తముంది?.. ఎంతమంది ఉన్నారు?.. అనే కోణంలో పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టినట్లు సమాచారం. నిర్వాహకురాలు నోరు విప్పితే గాని నిషేధిత మట్కా జూదం వెనుక ఉన్న పెద్ద వ్యక్తులు తెలిసే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం దాడులు చేసినట్లు తెలిసింది. పొన్నూరులో మట్కా జూదాన్ని పూర్తిగా కట్టడి చేసే పనిలో పొన్నూరు పోలీసు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం..

## సంవిధాన్ పాదయాత్ర లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం



చొప్పదండి, (జనం రిపోర్టర్) : భారత రాజ్యాంగం పట్ల ఢిల్లీ పార్లమెంట్ లో చేసిన అనుచిత వాక్యలను ఖండిస్తూ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని ఆర్నకొండ గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అమిత్ షా తో సహా బిజెపి నాయకులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నట్లుగా ఉందన్నారు.ఇట్టి నిరంకుశ పాలన వైఖరికి నిరసనగా అలాగే మహాత్మగాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో పాటు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావచ్చిన నేపథ్యంలో ఈ పాదయాత్ర ద్వారా దేశ ప్రజలను జాగృతం చేసి వారిని చైతన్యవంతం చేయడానికి పాదయాత్ర చేపట్టామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## : బాలవికాస ఆధ్వర్యంలో జల దాన కార్యక్రమం కోఆర్డినేటర్ రమ




హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు దామెర గ్రామంలో దాతల సహకారంతో జలదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ ప్రోగ్రాం దాతగా సాతూరి మొగిలి తన తల్లి పాపవ్వ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలవికాస కోఆర్డినేటర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ వేసవికాలంలో గ్రామస్తులకు ప్రయాణికులకు దాహార్తి తీర్చేందుకు ఒక దాతగా ముందుకు వచ్చిన సాతురి మొగిలిని అభినందించారు అదేవిధంగా ఈ వేసవికాలంలో వడదెబ్బ తగు జాగ్రత్తలు పాటించాలి బడి పిల్లలకు పాఠశాలలకు సెలవులు ఇచ్చిన కారణంగా పిల్లలు చెరువులలో, బావుల్లల్లో, ఈత కొట్టడానికి వెళ్తారు దీని ద్వారా వారి ప్రాణాలకు ప్రమాదం జరగవచ్చు, కనుక పిల్లలను కాపాడుకున్న బాధ్యత మన అందరిపై ఉన్నదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బాలవికాస కోఆర్డినేటర్ రూప, తదితరులు పాల్గొన్నారు

## ఎస్సి,ఎస్టి కేసులో నిందితునికి జీవిత ఖైదు - జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: (జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లాలోని కోటిపల్లి మండల పరిధిలోని స్థానిక కోటపల్లి గ్రామంలోని2017 సంవత్సరంలో కోట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఎస్సి, ఎస్టి నేరంలో నిందితునికి జీవిత ఖైదు మరియు రూ. 15,000 జరిమానా విధిస్తూ స్పెషల్ సెషన్స్ (ఎస్సి/ఎస్టి కోర్ట్) జడ్జ్ ఎం. భవానీ ఈ రోజు తీర్పు ప్రకటించారు అని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి తెలిపారు.కేసు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి .తేదీ: 30.03.2017 రోజు ఉదయం 06.00 గంటల సమయంలో కోట్పల్లి గ్రామంలోని కత్వ క్రింది ప్రాంతంలో గుర్తు తెలియని మహిళా శవం ఉందని తెలుసుకొని ఫిర్యాదుదారుడు దొరటి నర్సయ్యకోట్పల్లి (గ్రామం) గ్రామస్థులతో కలిసి అక్కడికి వెళ్లి పరిశీలించారు. అనంతరం ఆ శవాన్ని తన తమ్ముడి భార్య ఆడవమ్మగా గుర్తించి, వెంటనే పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, ఈ కేసును హత్య 2015) సెక్షన్ల కింద మార్పు చేసి , అప్పటి వికారాబాద్ డీఎస్పీశిరీష రాఘవేందర్ దర్యాప్తు నిర్వహించి, నిందితుడు ఎర్రగొల్ల మహేశ్ (తండ్రి: యాదయ్య, లింగంపల్లి (గ్రామం, కోట్పల్లి మండలం) హత్యకు పాల్పడ్డాడని నిర్ధారించి అతన్ని అరెస్ట్ చేశారు.అనంతరం కోర్టులో అప్పటి వికారాబాద్ డీఎస్పీ శిరీష రాఘవేందర్ దర్యాప్తు పత్రాలు సమర్పించగా, వాదోపవాదనలు విన్న స్పెషల్ సెషన్స్ (ఎస్సి/ఎస్టి కోర్ట్) జడ్జ్ ఎం. భవానీ నిందితుడికి జీవిత ఖైదు మరియు రూ. 15,000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా స్పెషల్ పీపీ ఎస్.ప్రతాప్ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారులు. అప్పటి వికారాబాద్ డీ ఎస్పి శిరీష రాఘవేందర్, అప్పటి ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.ఉపేందర్, ప్రస్తుత ఐఓ(వికారాబాద్ డి.ఎస్.పి) ఎన్. శ్రీనివాస్ రెడ్డి , కేసు బ్రీఫింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, సిడిఓ మహేశ్వర్ రెడ్డి పనిచేయడం జరిగింది. ఇట్టి అధికారులకు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్అభినందించడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు సన్న బియ్యం



( జనం రిపోర్టర్): కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టినా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రివర్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమం గౌ" శ్రీ"డా!!. వాకిటి శ్రీహరి గారు మక్తల్ శాసనసభ్యులు ఆధ్వర్యంలో ఈరోజు ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఒకటవ వార్డు ఖానాపూర్ గ్రామంలో తహసిల్దార్( చాంద పాషా గారు మరియు కాంగ్రెస్ నాయకులు రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందిలిఈ కార్యక్రమంలో వెంకటన్న( ఏసన్న) ఖానాపూర్ గ్రామ అధ్యక్షులు రవీందర్ గారు ఆత్మకూర్ టౌన్ జనరల్ సెక్రెటరీసంగే పాగా వంశీ ఆత్మకూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీకాంత్ ఏవైసీ సెక్రెటరీ దావీదు (శివకుమార్) మాజీ వార్డ్ మెంబర్డీలర్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జాతర కమిటీ వైస్ చైర్మన్ గా మాదారి భోజరాజు



వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్): వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఐడిఓసి మీటింగ్ హాల్లో బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతర కమిటీలను బుధవారం ఏర్పాటు చేశారు .చైర్మన్గా గంధం గట్టు గా మాదిగ, వైస్ చైర్మన్ గా మాదారి భోజరాజు జాతీయ మాలల ఐక్యవేదిక నుండి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ యాదయ్య అధ్యక్షత వహించి కమిటీ నిర్వహించడం జరిగింది, ఇందులో ఎస్సీ వెల్ఫేర్ ఈడి మల్లికార్జున జిల్లాలోని పలు కుల సంఘాలు పాల్గొని అందరి ఏకాభిప్రాయంతో కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com